దొంగకథ

వివిన మూర్తి



"దొంగా డొచ్చాడంటండి మాయ్య గారో !"

అరుస్తూ వచ్చాడు పోలయ్య, ఉరఫ్ పోలీసు.

బనీనూ; చలిబనీనూ తొడిగి. వాటిమీద దుప్పటి బిగించి, వీధిచావిట్లో పడక్కుర్చీలో నడుం జేరేసి, చుట్ట ముట్టించి, బుద్ధ భగవానుడు ప్రపంచానికిచ్చిన సందేశాన్ని తెలుగు వారికి తెలియజేయాలన్న నిశ్చయంతో—దిట్టమయిన సంస్కృత పదాలను ఛందోబద్ధం చేసే ప్రయత్నంలో— మైమరచిన వెంకటేశ్వర్లు వెన్నులో ఒక్కమారుగా వణుకు పుట్టింది.

"నిజమేరా ?"

"యింకా వూళ్ళోకంటా రాలేదండీ ... మన సత్తెయ్యండీ... ఆడేనండీ సైకిలు మీదెళ్లి పాలమ్మ కొత్తాడు గాదండి... ఆడండీ... ఆడు తీసుకొత్తున్నాడండి ... !"

"దొంగాడేంటీ... తీసుకు రాడవేంటీ? తాగొచ్చేవేంట్రా"

"అమ్మతోడండి. ! అవుతే మీకు తెల్దన్న మాటండి... వూరు వూరంతా నండి మాయ్యగోరో! ... సెరువు గట్టుమీదే ఉన్నారండి... దొంగాడంటండి... పెద్దాపురంలో దొరికాడంటండి,.!"

వెంకటేశ్వర్లుకో యిరవై యికరాల పైచిలుకు మెరకా పల్లం; అక్కడికో అర మైలు కెక్కువా మైలుకు లోపూ దూరంలో వున్న ఏలేటిపాడు 'జిస్నుబావయ్య ఉన్నత పాఠశాల'లో అన్ ట్రైన్డ్ తెలుగు టీచరు ఉద్యోగం వున్నాయి. వాటికితోడు ఇంజక్షన్ పొడవటం నేర్చుకుని యింగ్లీషు వైద్యుడు గానూ... సంస్కృత శ్లోకాలూ కొన్ని భస్మాలపేర్లూ తెలుసుకొని ఆయుర్వేద వైద్యుడుగానూ... వ్యవహరిస్తూ 'ప్రజా సేవ చేయటం' ఉంది. లోపాయకారీ వడ్డీ వ్యాపారం వుంది. ఇన్ని ఉన్న అతగాడికి పోలీసు మోసుకొచ్చిన వార్త ఆశ్చర్యం కన్న భయాన్నే కలిగించింది.

"నువ్వనేదేంటో నాకు బోధపడిచావటం లేదు..."

"నాకూ నమంగా తెల్దండి! సెరువు కాడికి రండి... నా నొత్తావండి."

పరుగు దీసాడు పోలీసు.

కులాన్నిబట్టి ధైర్యంగా ఉండవలసిన వాడు... తోటి ఉద్యోగస్తుల సావాసంవల్లేనేమో... ఆ క్షణంలో పిరిగ్గాడ్డయి పోయాడు వెంకటేశ్వర్లు. అంత లావు మనిషి అమాంతంగా లేచి మండువాలోకి అడుగు పెడుతూనే పెళ్లాన్ని కేకేసాడు.

కాళ్ళకి కడియాలూ, పట్టెడా... మెళ్లో నాలుగుపేటల జేరిపోతులాంటి చంద్రహారంతో పరుగెత్తుకు వచ్చింది వెంకటేశ్వర్లు పెళ్లాం !

"అలాగే మెళ్లో అన్నీ దిగేసుకుని గంగిరెద్దులా తిరుగు! వూళ్ళోకి దొంగా 'దొత్తు'న్నాడు...! అన్నీ 'శ్రమ' లేకుండా మూటగట్టుకుని వెళ్లిపోతాడు! యెదవ మొఖమా! పాలికాపు లెవరున్నారు ?"

"దొంగాడంటావేటీ...!"

"అయింది...! నీకన్నీ యిడమరిచి చెప్పేసరికి వాడన్నీ చక్కబెట్టేస్తాడు ... యెల్లవే ! అటకమీదా ఆ వినబ్బొత్తైన కాలా... ఆ గాదికిందా పిడకలగూట్లోనూ యెతికించు ! వెనకేపు తలుపులేయించి ఆ యెదవలిద్దర్నీ యీ మాపు యిక్కడే పడుకోమను !"

అమ్మగారు పోసిన గంజి తాగుతున్న చంద్రిగాడూ ఎడ్లకి గడ్డి పడేస్తున్న అప్పి

గాడూ లోపలే వున్నారు.

ఆవిడ తన లావుపాటి ఒళ్ళు కదిలించు కుంటూ పెరట్లోకెళ్ళింది. పని పూర్తిచేసి చీకట్లో ముడిచిపెట్టుక్కూర్చున్నాడు అప్పిగాడు.

"అప్పిగా...!"

"ఏవండమ్మాయిగారోఁ!"

"దొంగాడొత్తున్నాడంట్రా! యెట్లో సుట్టు ఆ మిద్దెక్కి సూడు!"

"దొంగోడాండీ ...! ఎందుకొత్తున్నాడండీ!"

"ఆడేకాదు! నువ్వూ సూడే యెదవా!" గుమ్మందగ్గర్నుంచే అరిచాడు వెంకటేశ్వర్లు.

చంద్రిగాడూ, అప్పిగాడూ వినుక్కుంటూ అంతా గాలించి యెవరూ లేరని నిర్ధారించారు. పెరటి తలుపులు దగ్గిరుండి వేయించి ఒకణ్ణి వెనక వరండాలోనూ ఒకణ్ణి ముందు చావిట్లోనూ కావలాగా పడుకోమన్జెప్పి... కర్ర తీసుకుని బయల్దేరాడు వెంకటేశ్వర్లు. దుప్పటి తలమీదకి లాక్కుని, అంచులు చెవులు వెనక్కుతోసి మరోసారి చుట్టులున్నాయో లేవో చూసుకుని బయటకు కదిలాడు.

"ఏంటండమ్మాయిగోరో! కాపుగారేంటంటున్నారండీ?" యిద్దరూ ఆవిడ దగ్గరకు చేరేరు.

"పోలీసోడే గావాల...వచ్చాడు! కాపుతో యేటన్నాడో యేటో! ఒకటే కంగారయిపోయాడు! మీకూ తెల్దేట్రా!"

"సెప్పొత్తాడేంటినాన్నా! దొంగోడు"

"నక్కలోళ్ళు యియ్యేపొత్తున్నారేమోరా!"

"జోరే! అప్పిగా! నువ్వెళ్ళి, అసలా దొంగాడేటో రాటపేటో అన్నీ యివరంగా కనుక్కురారా!"

"కాపుగోరు సూత్తే ఏటంటారో ఏటోనండమ్మాయిగోరూ!"

వాళ్ళలా కిందామీదా అవుతుండగా ఆఖరిపాకం దింపించి చేలోంచి దిగడ్డాడు పెద్దాడు బాబ్జి!

"వణ్ణపెట్టు! వణ్ణపెట్టు..." రాంగానే తల్లికి పురమాయించాడు. "ఏరాఁ! బాబిజ్జీ: దొంగాడంట...! నీకేటయినా తెలుసునంట్రా...!"

"ఎవరో సెప్పారు! పాలేపారం సేత్తాడు సత్తియ్య... ఆడు తీసుకొత్తున్నాడంట...!'

"యియ్యేంబుద్ధులొరేఁ! ఆడేటి... దొంగాణ్ణేటి... తీసుకు రాడవేటి! పెళ్ళాం బిడ్డలో వుండాలని లేదా యేటాడికి!... ఇంతకీ ఆడు వూళ్ళోకొచ్చినాడంట్రా!"

"సంపతన్నావుగందే! వణ్ణపెడితే ఆయెవ్వారవేటో కనుక్కొత్తాను. అన్నీ సెపుతానొచ్చాక! తెగు!... తెగు...!!"

"బాబిజ్జీగోరోఁ! మావూఁ రావద్దాండీ"

"అందరూ యెల్లిపోండి... ఆడొచ్చి నా పీక నులిపేసి అన్నీ వూడుసుకుపోయాక... సూడ్డానికి రండి!" అరుస్తూ కొడుక్కి అన్నం పెట్టడానికి లోపలికెళ్ళింది.

"మీ రిల్లు కదిల్తే డొక్కచ్చీరి డోలో యించేత్తాను! ఆఁ! నంజికొడకల్లారా!"

బళ్ళోకి సంపితే ఎగ్గొట్టి పశువులెనకాలే తిరిగే కొడుక్కి చదువు అంటే అవకాశం లేదని... 'పండిత పుత్రః శుంఠః' అంటూ చదువు చెప్పించలేదు వెంకటేశ్వర్లు.

షావుకారు లింగయ్యసెట్టి యింట్లో కూడా దొంగాడి రాకగూర్చి తెలిసిపోయింది. ఆవేళ అనుమానం చూసుకుంటున్న సెట్టి మాణిక్యాలు చెప్పింది విని నిశ్చేష్టుడయిపోయాడు. 'నిజమేనా మాణిక్యం!' అంటూ ఒకటికి రెండు మార్లడిగాడు. డబ్బుల పెట్టితోసహా యింట్లోకి పరుగెట్టాడు. చీపురు కట్టలోసహా సమస్తం గదుల్లోకి తెచ్చిపెట్టుకునే ప్రయత్నంలో మునిగిపోయాడు.

కర్ణం రాంభద్రమూర్తి కచ్చల్లో కందులేపించినట్టు అల్లకల్లోలమయిపోయాడు.

"సత్తియ్య కావు మంచాజే గద మరిడయ్యా! అర్ధాంతరంగా యీ పోయే కాలం బుద్ధులు దాపురించేయేంటి! దొంగాడితో సావాసమా!!"

వీధరుగుమీంచే పెళ్ళానికి తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ వినిపించేసాక అన్నాడు.

ఆవిడ ఏదో పన్లో ఉంది! సరిగ్గా వినిపించుకోలేదు.

"ఏవిటండీ అంటున్నారూ ...!"

"ఓసి నీ మొహం ముండా! దరిద్రవు గొట్టు ముండా! కంచాలూ గిన్నెలూ బయట తగలెయ్యకు! పొద్దుటి రాజాలమ్మొచ్చేక వేద్దువుగాని...! అన్నిగదులకీ 'తాళా'లు తగలెయ్! వెంకడు... లోపల అఘోరిస్తున్నాళ్ళా వుంది... యీవేళ్టికి కాపలా పడుకోమను"

"మీ కంగారు మండినట్టే వుంది! ఏవిటండీ...! అసల్సంగతి!"

"అమ్మా! తల్లీ! నేని చెప్పినవన్నీ చేసుకురా! విన్నవిస్తాను"

వార్త చేరేసిన మరిడయ్య అందుకున్నాడు.

"ఏంలేదమ్మాయిగారూ... సత్తియ్య"

"సరిసరి! దానికే చెపుతున్నావూ ...! రాత్రంతా నిద్దరోనీదు! ప్రాణాలోతోడేస్తుంది చెప్పేలా నే జెపుతాలేగానీ...! నువ్వు లోపలికెళ్ళవే...!"

రాంభద్రమూర్తికి పిల్లల్లేరు! పెళ్ళాం మాంచి భారీగా నిండుగా ఉంటుంది! తెలివి తేటల్తో ఊర్నంతటినీ ఏలుకుంటున్నాడు! పాతికెకరాలదాకా భూముంది! పెళ్ళాం వీధిలోకి వస్తే తేళ్ళూ జెర్రులూ పాకినటుంటుంది. ఆవిడది పదిమందుంటేగాని



గడువుకోలేని తత్త్వం! మొగుడు లేనపుడు ఆవిడ వీధి అరుగుమీద పందిమందినీ చేర్చి ఆ వూరి రాజకీయాల నుంచి రంకుతనాల దాకా సమస్తమూ చర్చిస్తుంది.

దొంగకథ

"ఆ యెంకణ్ణిలా వచ్చి తగలడమను!" మరిడయ్య అనుకున్నాడు. 'పెళ్ళాం మాంచిజబరు...!' ఆయాన పిట్టమడసి ...

వెంకడొస్తూనే కర్ణం చెప్పింది విన కుండానే అందుకున్నాడు.

"బావుందండి! నా పెళ్ళాం బిడ్డల

అజంతా ఎల్లోరాల అందాల లోకంలో...

హరివిల్లు విరిసింది, కావ్యం కళ్లు తెరచింది

అజంతా ఎల్లోరాల అద్భుత నేతగాళ్ల దగ్గరకు-పెదవి మీద చిన్న ప్రార్థనతో,
వారి ఖ్యాతికోసం ప్రణాళికలతో, గుండెడు ఆశతో వెళ్లాం—ఒకనాడు వారు సృష్టించిన నేతం అందాలను తిరిగి సృష్టించడానికి, వాటి అందాలను అందరితో పంచుకోవడానికి. వాటిని నేసుకొన్న వారి మనసులను, వాటిని చూసిన వారి హృదయాలను ఆనందంతో నింపడానికిని.

దాంతో ఈనాడు మైమరపించే వస్త్రాలు సాధ్యపడ్డాయి...మీడియం, ఫైన్, సూపర్ ఫైన్ కాటన్లు, మల్ మల్, చీరలు, షర్టింగులు, వాయిల్స్, దుప్పట్లు, సూటింగులు...టెక్స్‌కాం ఉత్పత్తి చేసే ప్రతి వస్త్రంలో—మన పురాతన అందాల వైభవం తొంగిచూస్తుంది.

వస్త్రాలలో కొత్త అందాలకు టెక్స్‌కాం

టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆఫ్ మరాఠ్వాడా లి., అన్వికార్ బిల్డింగ్, అదాలత్ రోడ్, ఔరంగాబాద్ (మహారాష్ట్ర)

లింటాస్-TT.4-203 TL

మాటేటండీ? అదీ ఒక్కత్తి తొంగో వాలండి... !దానికి మరీ బయ్యం..."

"మీ దగ్గరేముంటాయి...? చింకి గుడ్డలూ... చిల్లుచేటలూనూ! వెధవ పీనుగభయం... నువ్వూనూ...!"

"అయ్యి పాలవేటండీ : ఒప్పుడు వూరికినే యియ్యడండీ...!"

"కర్మంగోరో! విూలోగిట్లోయేటుంటా యండీ...! మీపాలికాపులిళ్ళలో...యెప్పుడూ సూశ్శేదు గావాఁలండి!... యెన్నోటుం టాయో! పండగరోజులు! మోపుసెరు కమ్మిలీ... సాలు!మోపుడు... పసలట్టు కెల్తే...సాలు...!"

"ఊరుకోండి మరిడయ్యగోరూ! మీరు మరీ సెప్తారు..."

"నేకపోతే య్యేటా...! ఆయనగారేదో గాబరా కొద్దీ సెప్పారే అనుకో! కడుపూ కాళ్ళూ అట్టుకొని మరో యేరుపాటేదో సూసుకోండనాలగానీ... అయ్యేం సమాధానాలా...! బామర్దకాడ పన్నేసి... కొవ్వు బలిసి పోయిందిరా నీకు!"

ఆవూరి పెద్దలికీ చిన్నలకీ అందరికీ తెలిసి పోయింది దొంగాడి వార్త...! చెరువు గట్టు మీద అందరూ పోగయారు. పెద్దాపురం నుంచి వార్త మోసుకొచ్చిన 'యేద్రు' వచ్చినాళ్ళందరికీ జరిగినది వివరిస్తున్నాడు.

ఎంద్రయ్యకు వ్యవహారనామం 'యేద్రు'.

"సాలా బత్తులావుడు బస్సుగుద్దీసి సచ్చిపోయాడుగాదండీ ...ఆడి కేసుయియ్యేల వాయిదా...! ఆడిదుంపతెగ...! అప్లీడరు గోడు పెతిమాటూ వోయిదా అడుగుతానే వుంటాడు గానీ తేల్చేడు... యిసుపెక్కి పోయిందండి! సచ్చిన సాలా బత్తులావుడూ బానేవున్నాడు... సంపేసిన సావర్నకోట సావుకోరూ బానే వున్నాడు. మద్దిన సాచ్చి కానికొచ్చుకున్న నే సస్తత్తన్నానండి తిరగలేక! కోరుటుకు కెళ్ళినోళ్ళా... సంత కెళ్ళినోళ్ళా... తాలూకాఫీసుల కెళ్ళినోళ్ళు ... ఓం! ఓ సే జనవండి! పండగ్రోజులు!

సెప్పే అక్కర్లేదు! బస్టాండులో జనాన్ని చూసి యియ్యేలకూడా నడకే లాగుందను కున్నానండి! పొద్దు తిరిగే సరికి యిసకేస్తే రాలన్జనం! పెతి వోయిదానాడూ సత్తియ్య కనుపిత్తాడండీ! నేనో ఆడో— సైకిల్దొక్కి యింటికొచ్చే వాళ్ళవండి...!—

ఆడికోసరవే సూత్తా నించున్నానండి! టయానికి ఆవడ్డాడండి! యెయ్యి దేవుళ్ళకీ మొక్కుకుని పరుగెత్తానండి! తస్సాదియ్య. ఆడన్నాడండి...

"బస్సెక్కెయ్ య్యేడూ"

"వూరుకోవో! యేలాకోలం యెకా సెక్కం" అంటూ సైకిల్నిలబెట్టేసానండి!

"దొంగోడున్నాడు! ఆణ్ణి దీసుకురావాల" అన్నాడండి!

ఈడేదో ప్లేటేత్తన్నాడ్రా అనుకున్నానండి.

"యెల్లవోం! నేనే దొక్కుతానుగానీ... దిగు దిగు!" అన్నానండి.

యిన్నేనండి!

మునగ ఆకుకూర

కావలసిన వస్తువులు :- మునగ ఆకు- పావుకిలో, కందిపప్పు- 50 గ్రాములు, పచ్చికొబ్బరి- ఒక చిప్ప, జీలకఱ్ఱ-ఒకస్పూన్, ఆవాలు - ఒక స్పూన్, మినపపప్పు-ఒకస్పూన్.

చేసే పద్ధతి:- కందిపప్పు మరీ మెత్తగా కాకుండ మూడు వంతులు ఉడికించాలి. మునగఆకు పండు ఆకులు, పుల్లలు లేకుండ ఏరి కొద్దిగా నీళ్ళుపోసి ఉడికించాలి. ఉడికిన తరువాత నీళ్ళు ఒంపి పళ్ళెంలో ఉంచాలి. బాణలి స్టౌవ్‌మీద పెట్టి కొద్దిగా మానెవేసి ఆవాలు, జీలకర్ర వేసి వేయించి దానిలో ఉడికిన ఆకును వేసి కలియబెట్టాలి. ఈపప్పు, కొబ్బరికోరు వేసి బాగా కలిపి, తగినంత ఉప్పు, కారంకూడ వేసి కలిపి దించాలి.

— సి. రాజ్యలక్ష్మి

"ఆ లంజికొడుకుని తీసుకురావాలన్నా" డండి.

ఆడన్నీ కతల్చెపుతాడండి! అలాగే అను కున్నాగనండీ— నిజవేనండి! ఆడు దొంగాణ్ణి తీసుకొత్తన్నాడండి!"

వచ్చినాళ్ళందరితోనూ చెపుతూనే వున్నాడు ఏద్రు.

"ఆడేం చెప్పాడ్రా?" వెంకటేశ్వర్లడిగాడు.

"పోలీస్టేషన్‌కి అప్పజెప్పాగాని... యిక్కడి కెందుకని అడగలేదా య్యేడూ" కర్ణం!

"టయానికి తట్టలేదండి! బస్సూ— పొచ్చేసిందండి! అవుతే... ఆడు సెప్పిం దేటంటే... నండీ! పాలన్నీ అమ్మేసుకున్నా ట్టంటండి! 'రతన భవనం' హొటేలుకు పాలోత్తాడు గాదండీ... 'పెసరట్టుప్మా' ఆడికి మాంచి యిట్టవండి! అత్తినీసాక షావుకోరు లెక్కగట్టి డబ్బులిచ్చేసేట్టండి! యెపుడో కనిపెడుతానే వుండాల! యీ దెనకే బయల్దేరాడు! యీడూ తక్కువ తిన్నోడు గాదండి! మంచి లెక్కల్తో మనిషండి...!

—పక్కపక్కనే సేరాట్టండి!—"

"ఒక్కడే అన్నావ్..." బుల్లితాతయ్య కొడుకు తర్డ్‌ఫారందాకా చదివాడు! అతని పేరు 'చిన్నిరాసావిఁ'. అతనికి 'విట్టడం' 'తప్పులు పట్టడం' సరదా!

గుంపులో అన్నిరకాలవాళ్ళూ ఉన్నారు. సుబ్బారావు యస్సెస్సెల్సీ ఆరుసార్లు ఫెయిలై ఉద్యోగ ప్రయత్నంలో పేసవటానికి యత్నిస్తున్నాడు. యిరవైమూడేళ్ళ వయసుండటంవల్ల ఆడదాని అవసరం ఉందతనికి. కనిపించని దేవుడు కనిపిస్తే జనాన్ని గుంపులు గావించు... జనం గుంపు లను పెంచు... గుంపులు గుంపులుగానే వుంచు' అనికోరాలని ఉంది. సంతలూ తీర్థాలూ అంటే అతనికి గొప్ప యిష్టం. అతని చేతులు గుంపుల్లో జొరబడి నూలా సిల్కా భేదం లేకుండా రవికల్ని పరామర్శిస్తుంటాయి.

"దొంగాడి ధర్మమా" అని అతని కోరిక తీరింది.

అన్నగారు చచ్చాక ఆస్తి 'పడేసు'కుందామని బంగారయ్యకాపు వదినకి — లోంగదీసుకుందామనేట — మందెట్టాడుట. అందులో ఏంతేడా పాడాలున్నాయో ... బెడిసికొట్టి పిచ్చెక్కిందంటారు జనం.

దొంగాడి అడావుడితో ఆవిడ తప్పించుకొని పైకొచ్చేసింది. సుబ్బారావు చేయి జనాన్ని చీల్చుకుని ఆవిడని తాకింది.

"ఓర్నాయనో!!" అరిచేసింది.

"ఎవరెహే! ఎదవరువులు! యిన్నీ కుండాను..."

"దొంగ సచ్చినోడు! గిల్లీసాడు"

"ఎక్కడా?"

"ఆడు సెప్పేదిసీ వొళ్ళుండండి! లేనోళ్ళు సొండి!"

"యెదవల్నరి... యెదవల్నరని."

బంగారయ్య విటో ఉన్నాడు. వదిశ గొంతు గుర్తుపట్టలేదు.

వెన్నెట్లో 'సీడా వెన్నెలా' ఆట ఆడు కుంటున్న పిల్లలుతప్ప పెద్దాళ్ళు 'ఏడ్రు' చెప్పేది వినడంకోసం చెవులు రిక్కించారు.

ఏమోనండి! ఆడు సెప్పడం... వోసుట్టు యిద్దరన్నా డండి వోసుట్టు ఒక్కడన్నాడండి! అప్పుతే వోడు పారి పోయుంటాడండి!"

"నర్లేవోః! జరిగింది సెప్ప..."

ఆవళంగా ఆడు కానుకోలేదండి! జేబు లోంచి లెక్కతీస్తాన్నాడు! సూస్తున్నాడు! తీస్తున్నాడు! సూస్తున్నాడు! యియ్యన్నీ— దొంగల కెయ్యికల్లండి — ఆడు అంచనా యేసేసాడండి.

—వోడు దగ్గరంటా వచ్చి ఖద్దరు కొట్టెక్కడా అన్నాడంటుండి! ఆపాటిదూరాన కాపాడతానే ఉందంటుండి ఖద్దరు కొట్టు! —ఒక్కసెణం పట్టలేదంటే నమ్మండి — యిలా సెయ్యట్టడం అలా లెక్కలాగెయ్యటం

దొంగకథ

అయిపోయిందంటండి! యీాడ్రైరిమా లో కంలా 'కనుపించా' డంటండాళ్ళకి! సెయ్యి.. యెత్తి అదిగదిగో ఆవచ్చమేడే ఖద్దరు కొట్టుని సూపిత్తానే ఉన్నాడంట! రెండో వాడు పనిగానిచ్చేసాడు! సిన్న అనుమానవైః జేబు తడువుకున్నాట్టండి మనోడు! ఆడదు రుట్టం బాగుంది: దొంగోడికి సెడ్డరోజయి పోయింది: మలుపు తిరక్కుండానే పట్టే సాడంటండి!"

జనం ఊపిరి బిగబట్టి వింటున్నారు

"తర్వాత... ?"

"ఆడికెవుడో సుట్టవున్నాట్టండి! ఆడింట్లో దొంగాణ్ణి కట్టిపడేసి— పని సూసుకున్నాక— తీసుకొద్దారనుకున్నాట్టండి 'యిక్కడి' కెందుకురా సత్తియ్యా అనడుగు దావనుకుంటానే ఉన్నానండి ... బస్సొచ్చేసిం దండి! అద్దాటిపోతే నావననుద్దని పరిగెత్తా నండి!"

"యిదేటి బావ!!" వెంకటేశ్వరు కర్ణాన్ని బావ వరసతో పిలుస్తాడు.

"ఏడో తాగుబోతు ముండాకొడుకు! వాడికి తోచి చావదు. ఒకడు చెపితే విని చావడు!"

"మా సన్నాసెదవకి సినిమాలు గావ ల్సొచ్చాయి. సినిమాలు! ముసలి ముండా కొడుకుని కొట్టుమీద నేనేడ్డం. ఊళ్లట్టు కుని వాడు పోవడం యిదంతా నా పీకలమీద కొచ్చింది."

"ఊరుకో లింగయ్యా! యిది పూరా! అడివా! మే మందరం లేవా. అయినా వాణ్ణి కట్టేసేగా తెస్తూంట!"

పురోహితుడు శంకరశాస్త్రికి వయసు మళ్లింది! బ్రహ్మ చెముడు! చూపు ఆనదు! యేడ్రు చెప్పింది అక్కడో ముక్కా ఇక్కడో ముక్కా చెవుల బడిందిగాని పూరాగా అర్థం కాలేదు! ఎవర్నడిగినా వివరంగా చెప్పరు!

"ఏదవకాలం వెధవలు...! వాడేడిసే దేవిటో... చెప్పగూడదా... అంట!"



ఫిలిప్స్
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

రూ. 525/-*

*సిఫారసు చేయబడ్డ వెల, ఎక్సైజ్ డ్యూటీతో సహా. స్థానిక పన్నులు అదనం.

PHILIPS

CASPR-434-103 TL

ఏలూరు : సిటి ఎంపోరియం, స్టేషన్ రోడ్, పవర్‌పేట ★ గుంటూరు : పద్మా & కో, మెయిన్‌రోడ్., విజయ & కో, మెయిన్‌రోడ్ ★ కాకినాడ : నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్‌రోడ్ ★ రాజమండ్రి : నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్‌రోడ్ ★ విజయవాడ : మోడరన్ రేడియో & ఎలక్ట్రికల్స్, 12–10–36, కాన్వెంటువీధి., సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్, 28–1–14, ఏలూరురోడ్., విజయ&కో, ఏలూరురోడ్.

"యింతకీ... దొంగాడెలా ఉంటాడో... అమ్మీ!"

"నల్లగా... పొడుగ్గా ఉంటాడు! ఆముదంకూడా రాసుకుంటాడు దేనికో తెలుసా వదినా! జారిపోడానికి."

"మన్లాగే ఉంటాడేవిటీ!"

"కాదండీ బామ్మగారూ! వాడికేమో... మూడేసి చెవులూ, మూడేసి కళ్ళూ... రెండు కోరలూ"

'వూరుకోవే ముదనష్టప్పీనుగా! ఆవిడేదో తెలియకంటె వెధవ్వేషాలూ నువ్వూ తయారు"

చెరువుగట్టువారనే ఉన్న పురోహితుడింటి పెరటి గుమ్మంలో సంభాషణ సాగిపోతోంది.

'చిన్నీరాసావి'కి వో బుల్లి సందేహం వచ్చింది.

"దొంగాణ్ణేం జెయ్యాలన్నా!"

వెంకటేశ్వర్లు అతనికి అన్నవరస.

"మన ఏరియాలో దొంగతనం చెయ్యలేదుగదా! మనమేంజేస్తాం?" కర్ణం.

"పులుసులో కెవీక లేకుండా చితగ్గొట్టియడవే!"

"మంచిమాటన్నాడు మునసబు! పామ్మీద జాలిచూపితె కుట్టికుట్టి 'సం'పుతుంది! అణ్ణి... అణ్ణి తీసుకొచ్చినందుకి సత్తియ్యగాణ్ణి... వో చూపు చూడాల్సొదే మంచిమాటలికి రోజులెల్లిపోయాయి" వెంకటేశ్వర్లు.

"పచ్చారుకుంటాడు! మనందరి పీకలకీ చుట్టుకుంటుంది! అందులోనూ వాడే మాలపీనుగో అయుంటే... ప్రైంమినిస్టరు దాకా పోతుంది గొడవ!" కర్ణం.

"గొడవలెట్టించడవూ నీకు దెల్సు! యిదదీయడవూ నీకు దెల్సు భయంలేదు లేవోయ్!"

"ఏటెంటి! కర్ణంగోరినే అంతలేసి మాటలంటున్నావ్."

"కర్ణవయితే ఎక్కువూడబొడిచాడా!"

"ఆడికి పట్టానంబరేదో యివ్వలేదంట! తాలూకాఫీసుకెళ్తేగాని పనవలేదంట... అదీ దొబ్బుతెగులు!"

"ఏంటిబావా! యీ పని."

"నన్నేం జేయమంటా వెంకటేశ్వర్లూ! యిస్తే ఆడేడుస్తాడు! యివ్వాపోతే యీయనగారు."

"వెయ్యి సెప్పు... నూరు సెప్పు... కర్ణంగోరూ! మీ నాయనగారి అయాంలో ఒక్కడు మాటన్నేదాయన్ని...!"

"ఆ రోజులూ... ఆ మరియాదలూ... అయ్యన్నీ... యేరు!"

"ఆ గొడవ లెందుగ్గానీ... అడేవుంటో ??"

"సత్తియ్యగోడు యింత బద్దరంగా పట్టుకొత్తన్నాడంటే... !"

"ఏటంటావ్ రాఘవులూ...??"

"మరేటి నేదు బాబయ్యా...! యీడాడికేవయినా సుట్టవేమో!"

మునసబు మొహం వెలవెల బోయింది. అతనూ సత్తియ్యా ఒకటే 'వర్ణం'!

"ఒకటే వర్ణవని... దొంగాణ్ణెవడు నెత్తెక్కించుకుంటాడో...!"

"అందుకేనేమో...! నాలుగు తన్ని పంపించొచ్చని తీసుకొత్తన్నాడు."

అదేదో ఆ బజార్లోనే కానియ్యొచ్చుగా!"

"యీడి యీరత్వం వూరూ వాడా... సెప్పుకోవద్దంటండి!"

"గొప్ప గొరిగించుకున్నట్టే ఉంది. వేల ద్దిపి నెత్తినేసుకోడం..."

చిన్నీరాసావి విట్నాడు.

"కరెట్టండి! అది గుండు గొరిగిసి..."

"మున్నగా..."

"కాదెహే! మెట్లు మెట్లుగా..."

"మున్నబొట్టు లెట్టేడాంకి బావో దీరాసావీ!"

"నవ్వుల్లాలుగాని...నలుగురు కుర్రాళ్ళు స్త్రైకిళ్ళేసుకెని యెదురెళ్లగూడదంట్రా... ఆడేం తిప్పలడుతున్నాడో యేటో...!"

"పణ్ణావోయ్! దొంగాణ్ణి ఈవూరోళ్ళు ఎప్పుడూ మూణ్ణాళ్ళే లాక్కొత్తన్నాడు... యెదవ తెలివి... యెదవతెలివని...!"

"టయివెంతయింది?"

"యీపాటేల కొచ్చియాలే..."

"ఒరి సచ్చినాడోయ్...! గోతులో వోడోయ్...!"

సుబ్బారావు చెయ్యి పిచ్చిది పట్టేసుకుంది అతని మొహం వెలవెల పోతోంది! గిజాయించుకుంటున్నాడు.

"పిచ్చిది! పిచ్చిది!"

"బంగారయ్యొదినగోరు..."

"చెయ్యట్టుకు వొదలటం లేదు..."

"విన్నెందుకట్టుకొంది...?"

"బంగారయ్య లేడా! యిదెలా గొచ్చింది?"



యువతరం

"నేనింతవరకు హిందీ సినిమాలు చూడలేదు" అంటున్న ఈ ఫొటోలోని అబ్బాయిపేరు మల్లెల శివరామకృష్ణశర్మ. విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలో బి.కాం. చదువుతున్నాడు. నేను లైబ్రరీలకు వెళ్తాను ఎక్కువగా జనరల్‌నాలెడ్జి పుస్తకాలు చదువుతాను అని చెప్పాడు. జాతీయ సేవాపథకం (ఎన్. ఎస్. ఎస్.)లో పని చేయటం, వ్యాసాలు రాయటం, ఫొటోలు తీయటం హాబీలు. మంత్రులనుకాని సినిమా నటులనుకానీ చూడాలన్న సరదా



మాత్రం లేదన్నాడు. శలవుల్లో ఉద్యోగం చేసి ఎంతోకొంత సంపాదించుకుంటాను అని చెప్పాడు. ఇతడు కాలేజీలో మెరిట్ స్కాలర్ షిప్ కూడా పుచ్చుకుంటున్నాడు. ఫొటోగ్రఫీ త్రైమాసపత్రికకు గౌరవ విలేఖరిగా వుంటున్నాడట! ఈ యువకుడికి అయిదారుగురు విద్యార్థులకి ఉచితంగా విద్యాభోదన చేయడం అలవాటు. కట్నం తీసుకోకుండా వివాహం చేసుకుంటాను అంటున్న ఈతడి ఆశయం బ్యాంకులో ఉద్యోగం సంపాదించటం. — సు.

"ఏట్రా! బంగారయ్యంటున్నారు."

అతని గొంతు వింటూనే సుబ్బారావు చెయ్యొదిలి పరుగెత్తింది.

"హోసీ! నువ్వంటే" బంగారయ్య వెంటబడ్డాడు.

"హోలమ్మో! సంపేత్తన్నాడు" కేకలు దూరమయాయి! ఏం జరుగుతుందో ననుకున్న సుబ్బారావు మరోవైపు సర్దుకున్నాడు.

యీ రాత్రికి దొంగాణ్ణే చెయ్యాలి? ప్రతివాడికీ ప్రశ్న.

వదిలేస్తే ఎవరిల్లో సాఫవటం ఖాయం! ప్రతివాడికీ భయం.

రకరకాల ఆలోచన్లు.

"కర్ణం మునసబులుండగా మనకేటోఁ!"

"ఆళ్ళేవయినా పోలీసోళ్ళా!"

"పోలీసులోళ్ళు! ఆళ్ళూ యీళ్ళూ ఒకటే ... పంచుకుంటారంట."

"పోరా కుయ్యోఁ! అందర్లోనూ మంచోళ్ళూ, సెడ్డోళ్ళూ ఉంటారు. ఆ మద్దిన యేలేటిపాడు జమీందారు గారింట్లో దొంగలడితే సిటికెలమీద పట్టేసారు! ఆళ్ళు సెడ్డోళ్ళకి సెడ్డోళ్ళు! మంచాళ్ళకి మంచాళ్ళు!"

"అదేంగాదు లెగవోఁ! ఉన్నోళ్ళకి ఆళ్ళు మంచోళ్ళు."

"ఎందుకా కడుపు మంటంట? లేనోడి కాడేటి సేస్తారు?"

"సర్లేగానీ మావోడోడుండాల! పారిపోయేడేళ్ళవుద్ది! దొంగల్లో గల్సాడేవోఁ ఆరాదియ్యాల!"

జనం ఆలోచిస్తున్నారు...నిశ్చయిస్తున్నారు! సందేహిస్తున్నారు...!

దొంగకధ

"యీపాటి కొచ్చేయాల! బాబ్బాబు ఎవరయినా యెల్లండి!" సత్తియ్య పెళ్ళాం గోల!

"రాగానే రోకళ్ళతో పొడాల లంజికొడుకుని" ఆడాళ్ళు.

"దెయ్యాలచింతగ్గట్టియ్యాల మాపంతా అక్కడుంటే" భయస్తుడు.

"దున్నల్లాగుంటారు! కష్టపడరాదూ!" సెట్టి.

"దొంగతనంజేస్తే ఉరి దీసెయ్యాలని పాస్‌జేస్తే బాగుణ్ను" వెంకటేశ్వర్లు.

"అదోటి తరవాయి హత్యల్జేస్తేనే! వదిలెయ్ మంటున్నారు." దూరంనుంచి పెద్ద గొంతుతో ఎవరో పాడుకుంటూ వస్తున్నారు. జనమంతా ఒక్కుమ్మడిగా అటుచూసారు.

"సత్తియ్యగాడిగొంతే!"

"సత్తియ్యే!" "సత్తియ్యే"

"సత్తియ్యేనల్లా"

"పాటలుపాడతా వత్తన్నాడేటంటావ్?"

"మడిసి మడిసికి బరువు! మాటలేటీ ...తొక్కడం!"

"అందుకేగావాలండీ నెమ్మదిగా వత్తన్నాడు."

జనం పరుగెత్తారు రోడ్డమ్మట.

మలుపు తిరిగింది సైకిలు. అస్పష్టంగా కనిపిస్తోంది.

"యెనకాలెవడో ఉన్నట్టే ఉన్నాడల్లా!"

"దొంగ వచ్చినోడెంతలావో!!"

"నాక్కాపట్టంలేదు."

"సరిగ్గా సూడే! అదిగో తెల్లపంచీ అడూను."

"రానీయే సూద్దువుగాని."

"మరిడియ్యా! అంత జోరుగా వస్తన్నాడేటంటావ్!"

"దొంగాణ్ణి దించేస్తే మనోళ్ళు లాక్కుస్తున్నారేమో!!" రివ్వుమంటూ సైకిలు వచ్చింది! వెనక సీటుమీద ఎవరూ లేరు. పూటుగా తాగేసున్నాడేమో ... సైకిలు ఆపేసరికి బ్రహ్మప్రళయమయింది.

"దొంగాడేడిరా?" "దొంగాడేడి?" ఏడి... ఏడి?" పదిమందీ ప్రశ్నించేసరికి సత్తియ్య గొంతు పెంచాడు.

"పచ్చగడ్డి కోసేటి పడుచుపిల్లా! నీ సైటుకొంగు."

"వీడి మొహం మండా! తాగేసున్నాడ్రా పీనుగ!"

"దొంగాడేడిరా?"

"నల్లావాడే... అమ్మమ్మా! ముంచు... తా...డే!"

"వో బిందెడు నీళ్ళొయ్యండల్లా! ఆడే సెపుతాడు."

"బావా! పోదాం పద! యీడు దొంగాణ్ణి తీసుకురాలేదు! అదే సంతోసం!"

"ఏమో! ఊరుమొగదల్లొగ్గేసాడేమో!"

"కనుక్కోండి! కనుక్కోండి."

వో అరగంటసేపు అలా పాడుతూనే సణుగుతూనే సత్తియ్య తేల్చేసాడు!

ఏద్దుగాడు ఎంటపడితే... ఆడిగ్గూడా తాగించాలని... వదిలించుకుందుకు... 'కత సెప్పాట్ట'... నాటకవాడాట్ట...!'